ప్రత్యేక శిక్షణ తరగతులు

కూకట్‌పల్లి: ఆంగ్ల వ్యాకరణం, స్పోకెన్ ఇంగ్లిష్, వ్యక్తిత్వ వికాసం, సంగణన విజ్ఞానశాస్త్ర శిక్ష ణాంశాల్లో ఆదివారం ప్రత్యేక శిక్షణా తరగతు లను కళాశాలల విద్యార్థులకు 2025–26 విద్యా సంవత్సరంలో యువ వికాస్, శ్రీ రామ కృష్ణ వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో కేపీహెచ్‌బీ, మియాపూర్‌లలో నిర్వహించను న్నట్లు నిర్వాహకులు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. కళాశాలల్లో చదువుకునే పేద విద్యా ర్థులకు నెలవారీ ఉపకార వేతనాలను అంది స్తున్నామని తెలిపారు. ఔత్సాహికులు శ్రీరా మకృష్ణ వివేకానంద సేవా సమితి, ధ్యానమం దిరం, ప్లాట్ 166, రాధామాధవ్ అపార్టుమెం ట్ జంక్షన్ దగ్గర, ప్రగతి ఎన్‌క్లేవ్ కాలనీ, మియాపూర్, ఫోన్ 9059892038 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

రోడ్డు నిర్మించాలని డీసీకి వినతి



కూకట్‌పల్లి: గోపాల్‌నగర్‌లో వర్షం కారణంగా 40 ఫీట్ల రోడ్డు గుంతలమయంగా మారిందని, రోడ్డు నిర్మించాలని కాంగ్రెస్ నాయకులు బుధ వారం కూకట్‌పల్లి సర్కిల్ డిప్యూటీ కమిషన ర్‌కు వినతిపత్రం అందజేశారు. స్పందించిన అధికారులు వర్షాలు తగ్గిన వెంటనే నూతన రోడ్డు నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో గాదె శివ చౌదరి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో రక్షాబంధన్



ఓల్డ్ బోయిన్‌పల్లి: ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ మల్లికార్జుననగర్‌లోని ఓం శాంతి బ్రహ్మ కుమారి మెడిటేషన్ సెంటర్ నిర్వాహకులు ఏర్పాటు చేసిన రక్షాబంధన్ కార్యక్రమంలో నాయకులకు రాఖీలు కట్టారు. బుధవారం ఓల్డ్ బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్‌ను ఆయన నివాసంలో బ్రహ్మకుమారి ఉమా కలిసి రాఖీ కట్టారు.

పలహారం బండి ఊరేగింపు

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్ పరి ధిలోని జన్మభూమి కాలనీలో జోగిని నీలిమ ఆధ్వర్యంలో రేణుకా ఎల్లమ్మ పలహారం బండి ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో బోయ కిషన్, జిల్లా గణేష్, సాయి, మహేష్, రవీందర్, వెంకటకృష్ణ, సుధాకర్, గిరి తదిత రులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

నిజాంపేట్: అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి అన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పరిధిలోని రోడ్డు నంబర్ 16వ వార్డు రాజీవ్ గాంధీ నగర్‌లో బుధవారం సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధి పనుల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొలన్ కృష్ణారెడ్డి, మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్‌రెడ్డి, ఎస్ ఎంసీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్‌రెడ్డి, జన రల్ సెక్రటరీ కొలన్ జీవన్‌రెడ్డి, కొలన్ బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు తిరుపతిరెడ్డి, తడ కండి సాయిరాజ్, ఎర్రోళ్ల విష్ణు, ఎత్తరి నాని, మహ్మద్ షకిల్, బ్రొమాజీ తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

- ఆయన త్యాగాలు చిరస్మరణీయం
- జయంతి సందర్భంగా ఘన నివాళి

కూకట్‌పల్లి జోన్‌బృందం: తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వక్తలు అన్నారు. బుధ వారం ఆయన జయంతి సందర్భంగా విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలు వేసి నాయకులు, ఆయా సంఘాల నేతలు నివాళులర్పించారు. తెలం గాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడు అని కొనియాడారు. ఆయన చూపిన మార్గం ప్రతి తెలంగాణ వారికి స్ఫూర్తిదాయకమని అన్నారు. నేటితరం ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.



పర్వత్‌నగర్ బస్టాప్ వద్ద నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ సబిహా బేగం తదితరులు



మూసాపేటలో విగ్రహానికి పూలమాలేస్తున్న టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్ తదితరులు



మోతీనగర్ చౌరస్తాలో నివాళులర్పిస్తున్న నర్సింగ్‌రావు తదితరులు



ఆల్విన్‌కాలనీ, జలకన్య హోటల్ వద్ద .. బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్‌రావు

తల్లిపాలతో సంపూర్ణ ఆరోగ్యం



అంజయ్యనగర్ తల్లిపాల వారోత్సవాల్లో మాట్లాడుతున్న సూపర్‌వైజర్ స్వరూప



హరిజన వాడలోని అంగన్‌వాడీ కేంద్రంలో అవగాహన కల్పిస్తున్న సూపర్ వైజర్ జ్యోతి

ఓల్డ్‌బోయిన్‌పల్లి: బిడ్డ పుట్టగానే తల్లిపాలు ఇవ్వా లని, బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని హస్మత్‌పేట్ సెక్టార్ సూపర్‌వైజర్ స్వరూప అన్నారు. బుధవారం అంజయ్యనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ.. రెండున్నర సంవ త్సరాలు పైబడిన బాలబాలికలను అంగన్‌వాడీ కేం ద్రంలో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో అం గన్‌వాడీలు కృపారాణి, ఏఎన్ఎం సరిత, గర్భి ణులు, బాలింతలు పాల్గొన్నారు.

మూసాపేట: మూసాపేట హరిజనవాడలోని అంగన్ వాడీ కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఎస్ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జ్యోతి పాల్గొని తల్లి పాల ప్రాముఖ్యతను వివరించారు. గం టలోగా తల్లి ఇచ్చే ముర్రుపాల ప్రాధాన్యతను వివరిం చారు. తల్లిపాలే బిడ్డకు మొదటి టీకా అని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ కవిత, ఆశావ ర్కర్లు, కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

ధర్నాకు తరలిన నాయకులు



ధర్నాలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఏకనాథ్ తదితరులు

ఆల్విన్‌కాలనీ: ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ల కోసం నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి పలువురు నాయకులు తరలివెళ్లారు. కాంగ్రెస్ శేరిలింగంపల్లి ఇన్ చార్జి జగదీశ్వర్ గౌడ్‌తో కలిసి ఆల్విన్‌కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు. అదేవి ధంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఏక్‌నాథ్, సప్పిడి భాస్కర్ ఆధ్వర్యంలో పలువురు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో యువకుడి మృతి



వేణు (ఫైల్)

మూసాపేట: విద్యుదాఘాతంతో యువకుడు మృతి చెందాడు. ఈ ఘటన కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరి ధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకా రం.. పల్నాడు జిల్లా, మచ్చెలకు చెందిన గుద్దేడి వేణు (25) కూకట్‌పల్లి అడ్డగుట్టలోని శ్రీసాయి మాధవ్ హాస్టల్‌లో ఉంటున్నాడు. నాలుగు నెలల క్రితం నగరానికి వచ్చి యూనికాన్ కన్సల్‌టెన్సీలో ఉద్యోగం చేస్తున్నాడు. మంగళవారం రాత్రి 9.30 గంటలకు హెచ్‌ఎంటీ శాతవాహన నగర్‌లో కిడ్స్ పార్కులో ఉండి స్నేహితులకు ఫోన్ చేసి పార్కు వద్దకు రావాలన్నాడు. స్నేహితులు పార్కుకు సమీ పంలోకి రాగానే భారీ శబ్దం వచ్చింది. వెంటనే దగ్గ రకు వెళ్లి చూడగా.. వేణు ట్రాన్స్‌ఫార్మర్ వైరు తగిలి ఎగిరిపడ్డాడు. వెంటనే సమీపంలోని ఓ ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. వేణుకు గతంలో ప్రేమ విఫలమైందని, సినిమాలో నటించాలని కోరిక నెరవేర కపోవటంతో తీవ్ర మనస్తా పానికి గురయ్యే వాడని స్నేహితులు తెలిపారు. అందుకే స్నేహితులకు ఫోన్ చేసి పార్కు వద్దకు రమ్మని చెప్పి.. విద్యుత్ వైరు పట్టుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడేమోనని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతుడు తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బీసీల రిజర్వేషన్లకు కేంద్రంపై ఒత్తిడి పెంచండి

ఉస్మానియా యూనివర్సిటీ: బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు కోసం కాంగ్రెస్ పార్టీ నేతలు కేం ద్రం పై ఒత్తిడి పెంచాలని టీఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షులు బారి అశోక్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఆర్ట్స్ కాలేజీ ఎదుట ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఢిల్లీలో ధర్నాకు వెళ్లిన కాంగ్రెస్ నేతలు, ఎంపీలు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, 9వ షెడ్యూల్‌లో చేర్పించిన తర్వాతే తెలంగాణకు రావాలని లేదంటే పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షం లో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపట్టనున్నట్లు హెచ్చరించారు.

కూరగాయల ధరలు..

సనత్‌నగర్: టమాటా.43, నల్లవంకాయ 23, పొడుగు వంకాయ 23, బెండకాయ 50, పచ్చి మిర్చి 55, బజ్జీమిర్చి 65, క్యాప్సికమ్ 50, పచ్చకా కర 38, పందిరి బీర 38, క్యాబేజీ 15, క్యారెట్ 41, దొండ 40, గుండుబీన్స్ 55, గింజ చిక్కుడు 45, గోకరకాయ 45, కీర 23, దోసకాయ 15, బీట్‌రూట్ 28, ఉల్లిగడ్డ 20, ఆలుగడ్డ 23, చామ గడ్డ 25, మొరంగడ్డ 35, కందగడ్డ 45, సొర కాయ 13, పొట్లకాయ 23, అరటికాయ 11, మునగకాయ 3–4, ముల్లంగి 5–6. ఈ ధరలు గురువారం ఉదయం 9 గంటల వరకు అందుబా టులో ఉంటాయి.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

మూసాపేట: అనుమానాస్పద స్థితిలో ఓ మహిళ మృతి చెందింది. ఈ ఘటన కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. బాన్సువాడకు చెందిన మంగళి సరిత (37) 5 సంవత్సరాల నుంచి కూకట్‌పల్లి, సంగీత్‌నగర్‌లో తన 12 సంవత్సరాల కొడుకుతో ఇంటి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తుంది. బుధవారం ఉదయం 6 గంటలకు కొడుకు తల్లి ఇంకా నిద్ర లేవలేదని తలుపు తట్టి తీయగా.. ఆమె నిద్ర లేవలేదు. దీంతో స్థానికుల సహాయంతో తల్లి మొహంపై నీళ్ల చల్లినా లేవకపోవటంతో కూకట్‌పల్లి పోలీసు లకు ఫిర్యాదు చేశాడు. ఒంటిపైన ఎలాంటి గాయాలు లేవని, ఎలా చనిపోయిం దో తెలియకపోవటంతో అనుమానాస్పద మృతిగా పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

ఇరు వర్గాల ఘర్షణ : పోలీసులకు ఫిర్యాదు

గచ్చిబౌలి: ప్లాట్ డాక్యుమెంట్లు ఉన్నాయని ఓ వర్గం వారు విద్యుత్ మీటర్ తొలగించడంతో ఘర్షణ చోటు చేసుకుంది. ఇరు వర్గాలు గొడవకు దిగడంతో ఓ వర్గంపై రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేశారు. అంజయ్యనగర్‌లో ప్లాట్ నెంబర్ 34/136లో రెండు దశాబ్దాలుగా ఎం.రామకృష్ణ అనే వ్యక్తి పొజిషన్‌లో ఉంటున్నాడు. బుధవారం మధ్యాహ్నం కొందరు వ్యక్తులు వచ్చి రామకృష్ణ ఇం టిలో ఉన్న విద్యుత్ మీటర్‌ను ధ్వంసం చేశారు. ప్లాట్ ఖాళీ చేయాలని బెదిరించడంతో కాలనీ వాసులు బాధితుడికి మద్దతుగా రంగంలోకి దిగారు. దీంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. షానవాజ్, సర్వరాజ్‌లు ప్లాట్ ఖాళీ చేయకుంటే చంపేస్తామని బెదిరించారని బాధితుడు తెలిపారు. విద్యుత్ మీటర్ తొలగించి అనుచరులతో దాడికి పాల్పడ్డారని రాయదుర్గం పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

రంగారెడ్డినగర్: ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయి లను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు రజనీకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఐడీ పీఎల్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయక పోవడంతో కళాశాలల యాజమాన్యాలు విద్యార్థు లపై ఫీజుల కోసం ఒత్తిడి చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేక సమస్యలు పట్టించుకునే నాధుడే కరువయ్యారని ఎద్దేవా చేశారు. గిరిజన, దళిత, బీసీ గురుకులాల్లో మౌలిక వసతుల సదుపాయాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కార్తిక్, ఉపాధ్యక్షుడు సుబ్బు, కుత్బుల్లా పూర్ మండల కార్యదర్శి భగత్, ఉపాధ్యక్షుడు రెహా న్, సాయిచరణ్, మల్లికార్జున్, మణిదీప్ తదిత రులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి బస్తీ బాట



బస్తీ బాటలో సీజీఎం పాండ్యనాయక్

మోతీనగర్: అల్లాపూర్ డివిజన్‌లో విద్యుత్ సరఫరా సమస్యలపై బుధవారం సీజీఎం పాండ్యనాయక్ అధికారులు, సిబ్బందితో కలిసి బస్తీ బాట నిర్వ హించారు. విద్యుత్ సరఫరాలో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. విద్యుత్ ట్రిప్పింగ్, లో ఓల్టేజ్ సమస్యలు, పాత లైన్ మరమ్మతులు వంటి అంశాలపై చర్చించారు. అధికారులు వారి సమస్యలను గమనించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రతి వినియోగదారుడి ఇంటికి నాణ్యమైన విద్యుత్ సేవలే తమ లక్ష్యమని సీజీఎం అన్నారు. కార్యక్ర మంలో ఎస్ఈ చంద్రశేఖర్, డీఈ శ్యామ్ కుమార్, ఏడీఈ కమలాకర్, ఏఈ రాకేష్, నాయకులు నజీర్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

చెత్త వేసే వారిపై చర్యలు తీసుకోవాలి



సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్

కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

బాలానగర్: బతుకమ్మ రోడ్డులో అడ్డగోలుగా చెత్త వేసి అధ్వానంగా చేస్తున్నారని, అలాంటి వారిపై నిఘా పెట్టి శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకో వాలని కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ అన్నారు. ఫతేనగర్ డివిజన్ బతుకమ్మ రోడ్డులో పారిశుద్ధ్య నిర్వహణపై జీహెచ్ఎంసీ శానిటరీ ఇన్‌స్పెక్టర్ జమీల్ అహ్మద్, ఎస్ఎఫ్‌లతో కార్పొరేటర్ బుధ వారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. స్థానిక ఎస్ఎఫ్ ఏల పనితీరు సరిగ్గా లేకపోతే జోనల్ కమిషనర్, డీసీ దృష్టికి సమస్యను తీసుకువెళ్లి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో వీరేశం గుప్తా, ఎస్ఎఫ్ఏలు శ్యామ్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా యుద్ధ నౌక గద్దర్‌కు ఘన నివాళి



గద్దర్ చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పిస్తున్న నాయకులు

కూకట్‌పల్లి: ప్రజా యుద్ధ నౌక గద్దర్ 2వ వర్ధంతిని దయార్‌గూడలో సింగూరు పాండు ఆధ్వర్యంలో అంబేడ్కర్ పార్కులో ఆయన చిత్రపటానికి బుధ వారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిత్యమాల కన్వీనర్ సింగూరు పాం డు, కూకట్‌పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేకల రమేష్, బీజేపీ జిల్లా నాయకుడు జక్కుల వినయ్ మాట్లాడారు. కడుపులో తూటా పెట్టుకొని బుల్లెట్ లాంటి పాటలతో ప్రభుత్వాలనే గడగడలా డించిన ప్రజా పోరాట యోధుడు గద్దర్ అని అన్నారు. కార్యక్రమంలో మేకల మహేష్ బాబు, పోతురాజు రమేష్, మద్ద అనిల్ కిషోర్ కుమార్, యాకుబ్, యాదగిరి, అక్కపల్లి రాము, కొండల్ రావు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

నిజాంపేట్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బ్యాంకుల ద్వారా అందించే సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పారి శ్రామికవేత్తల రుణాలు సద్వినియోగం చేసుకో వాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ శివప్రసాద్ అన్నారు. బుధవారం ప్రగతినగర్‌లోని పట్టాభి రామాంజ నేయ దేవాలయ ప్రాంగణంలో బ్రాహ్మణ ఐక్యవే దిక ఆధ్వర్యంలో నూతన వ్యాపారం. రుణ సదుపా యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యక్తిగత పూచీకత్తుతో రుణాలు ఇచ్చే సదుపాయంతో పాటు సబ్సిడీలతో కూడిన రుణాలు కూడా ప్రభుత్వాలు అందిస్తున్నాయన్నారు. ప్రధానంగా ప్రభుత్వాలు అందించే వివిధ రుణాలను నాలుగు వర్గాలుగా ఉన్నాయని, వాటిని ఆయా వెబ్‌సైట్‌లలో పరిశీలిం చి అర్హతలను బట్టి రుణాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో బ్రాహ్మణ ఐక్యవేదిక అధ్యక్షులు డాక్టర్ ఏవీ మూర్తి, జిల్లా పారి శ్రామిక బాధ్యులు మాధురి, పూర్వ లీడ్ బ్యాంక్ మేనేజర్ భుజంగరావు, సోమేశ్వర్లు, పి.శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, శిరీష, ఆనంద్ పాల్గొన్నారు.

నాణ్యమైన విద్య అందించాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి సుసిందర్‌రావు
- రాయదుర్గం జెడ్పీహెచ్ఎస్, ప్రాథమిక పాఠశాలల పరిశీలన



తరగతి గదిలో బోధనను పరిశీలించి సూచనలు చేస్తున్న జిల్లా విద్యాశాఖాధికారి సుసిందర్‌రావు

రాయదుర్గం: విద్యార్థులకు నాణ్యమైన విద్యను అం దించాలని రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి సుసిందర్‌రావు ఉపాధ్యాయులను ఆదేశించారు. గచ్చిబౌలి డివిజన్ రాయదుర్గంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను ఆయన పరిశీలించారు. తరగతులను సందర్శించి ఉపాధ్యా యుల బోధన చేసే విధానం, విద్యార్థులకు పాఠాలు అర్థం అయ్యే పరిస్థితి ఉందా? అని ఆయన పరిశీలించారు. అనంతరం పదోతరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమై బోధన, పరీ క్షలకు సంసిద్ధత అయ్యే విధానాన్ని అడిగి తెలుసు కున్నారు. అలాగే ఉపాధ్యాయులతో ప్రత్యేకంగా సమావేశమై బోధన, తరగతి గది నిర్వహణ వంటి అంశాలపై పలు సూచనలు ఆయన చేశారు. ఈ సం దర్భంగా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతీ విద్యార్థికి తెలుగు, ఇంగ్లీష్ చదవడం, రాయడం రావాలని అందుకు తగిన చర్యలు తీసుకోవాల న్నారు. పాఠ్యాంశాల బోధనలో తప్పనిసరిగా టీఎ ల్ఎంను ఉపయోగించాలని కోరారు. అనంతరం ఉపాధ్యాయులకు పలు సూచనలు చేసి లైబ్రేరీ, కం ప్యూటర్ ఐఎఫ్‌బీ ప్యానల్స్ వంటి వాటిని సమర్థ వంతంగా వినియోగించాలని సూచించారు. ఈ సమావేశంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం ఎస్‌కేతా జీబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రెచ్చిపోయిన సైబర్ దొంగలు

పెట్టుబడి పేరుతో మోసం

- ఒకేరోజు ఆరు కేసులు నమోదు..
- 5,71,000 కాజేసిన కేటుగాళ్లు



సనత్‌నగర్: పెట్టుబడి పేరుతో ఆన్‌లైన్ మోసగాళ్లు రెచ్చిపోయారు. ఒకేరోజు ఆరు కేసుల్లో ముగ్గురి నుంచి రూ.5,71,000లను కాజేశారు. తక్కువ మొత్తంలో పెట్టుబడి పెడితే అధిక లాభాలు పొంద వచ్చంటూ ఆకర్షణీయమైన ఆఫర్లు ఇస్తూ అమా యకులను బురిడీ కొట్టించి సొమ్ము చేసుకున్న ఘటనలు సనత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నాయి. ఒకేరోజు ఆరు కేసులు నమోదు కావడం ఆన్‌లైన్ పెట్టుబడి మోసాలు కల వరపెడుతున్నాయి. వివరాల్లోకి వెళితే..సనత్‌నగ ర్‌కు చెందిన సౌమ్య (33) మొబైల్ ఫోన్ వాట్సప్‌కు పెట్టుబడి ఆఫర్ సందేశం వచ్చింది. దీంతో ఆమె అవతలి వారు చెప్పినట్లుగా యూపీఐ ద్వారా రూ.50,000లను పంపించింది. అలాగే మరో పెట్టు బడి సందేశానికి ఆకర్షితురాలై రూ.1,30,000లను వివిధ యూపీఐ ఐడీలకు పంపించింది. అయితే ఈ రెండు సంఘటనలకు సంబంధించి డబ్బులు పం పించిన దగ్గర నుంచి అవతలి వ్యక్తుల నుంచి ఎలాంటి స్పందన లేదు. దీంతో తాను మోసపో యానని గ్రహించి సనత్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

మరో యువకుడి నుంచి రూ.2,25,000

సనత్‌నగర్‌కు చెందిన నిఖిల్ (27) తన టెలిగ్రామ్ యాప్‌లో పెట్టుబడి ఆఫర్‌ను అందుకున్నాడు. ఇం దులో వారు ఐపీఓలో కొన్ని అధిక రాబడి స్కీములు ఉన్నాయని చూపించారు. ఆపై లాభా లను పొందడానికి కొంతమొత్తాన్ని పెట్టుబడి పెట్టమని సూచించారు. దీంతో నిఖిల్ వారిని నమ్మి రూ.1,45,000లను పంపించాడు. మరో కేసుకు సంబంధించి నిఖిల్ ఇదే విధమైన పెట్టుబడి ఆఫ ర్‌ను అందుకుని రూ.80,000 యూపీఐ ద్వారా పంపించాడు. ఆ తర్వాత అతను సంపాదించిన లాభాన్ని పొందేందుకు మరికొంత మొత్తాన్ని పెట్టుబడి పెట్టమని అడిగారు. దీంతో తాను రూ.2,25,000లు మోసపోయానంటూ సనత్‌నగర్ పోలీసులను ఆశ్రయించాడు.

మరో బాధితుడి నుంచి రూ.1,66,000లు

సనత్‌నగర్‌కు చెందిన శ్రీనివాస్ (42) మొబైల్ ఫోన్ వాట్సప్‌కు వచ్చిన పెట్టుబడి ఆఫర్‌ను నమ్మి రూ.1.36,000లను పంపించాడు. అదే బాధితుడు మరో కేసులో రూ.30,000లు పెట్టు బడి మోసానికి గురయ్యాడు. మొత్తం రూ.1,66,000లు నష్టపోయానంటూ బాధి తుడు సనత్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆయా కేసులను సనత్‌నగర్ పోలీసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

శాశ్వత పరిష్కారం చూపుతాం

పీఏసీ చైర్మన్ ఆరికెపూడి గాంధీ



వరద నీటి కాల్వ నిర్మాణం చేసే ప్రాంతాన్ని పరిశీలిస్తున్న పీఏసీ చైర్మన్ గాంధీ

శేరిలింగంపల్లి: డోయన్స్ కాలనీ అవుట్ లెట్ సమ స్యకు త్వరలో శాశ్వత పరిష్కారం చూపుతామని పీఏసీ చైర్మన్ ఆరికెపూడి గాంధీ తెలిపారు. బుధవారం జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారు లతో కలిసి డోయన్స్ కాలనీలో వరద ముంపు సమస్య పరిష్కారానికి డ్రైన్‌ను నిర్మాణ పనుల చేపట్టే ప్రాంతాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ డోయన్స్ కాల నీలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుం టానని తెలిపారు. వరద నీటి కాల్వ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసేలా చూడాలని అధికారు లను ఆదేశించారు. కాలనీలో రోడ్లు, డ్రైనేజీ పను లను కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈఈ శిరీష, డీఈ ఆనంద్, కాలనీ వాసులు లింగారెడ్డి, నర్సింహారెడ్డి, ప్రకాష్, రామ కృష్ణ, అనంతరెడ్డి, నాయకులు మారబోయిన రాజుయాదవ్, శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.